

# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 01 | అక్టోబర్ | 2023 | పేజీలు : 9




# కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారు

**కాంగ్రెస్ 420 పార్టీ**
**60 ఏళ్లలో రాష్ట్రానికి చేసిందేమీ లేదు**
**హామీలివ్వడమే కాని అమలు చేయడం చేతకాని పార్టీ**
**రాష్ట్ర ఐటి, పురపాలక శాఖా మంత్రి కేటీఆర్**



**ఖమ్మం, సెప్టెంబర్ 30(మనం బ్యూరో) :** ఎన్‌టిఆర్ హ్యాట్రిక్ కొట్టలేదు. ఆయన శిష్యుడిగా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. ఖమ్మం, సత్తుపల్లిలో మంత్రి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాఫనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఖమ్మం మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగిన ప్రగతి నివేదన సభలో కేటీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కాదని, 420 పార్టీ అని విమర్శించారు. 60 ఏళ్లలో ఆ పార్టీ చేసిందేమీ లేదన్నారు. హామీలు ఇవ్వడమే కాని అమలు చేయడం చేతకాని పార్టీ అన్నారు. ఖమ్మంలో ప్రతిపక్షాలను పుట్‌బాల్ ఆడుకోవాలని మంత్రి అజయ్‌కుమార్‌కు సూచించారు. కాంగ్రెస్ హయాంలో లకారం చెరువు ఎలా ఉందో ప్రజలుకు తెలుసనని అన్నారు. గోళ్లపాడు చానల్ మురికి కూపంగా ఉందన్నారు. నేడు ఆధునీకరణ పనులు పూర్తయి మొత్తం 11 పార్కులను నిర్మించారని అన్నారు. గతంలో తాగు, సాగు నీటి కోసం అరిగోస పడ్డారని, ఇప్పుడా సమస్య లేదని 2లో..





# వెంకట వీరయ్య గెలుపు ఖాయం

- కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలు దింపుడు కళ్ళెం ఆశలే
- తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- సత్తుపల్లి నియోజకవర్గంతో పాటు మధిర నియోజకవర్గం బోనకల్ మండలంలో ప్రతి కుటుంబానికి దళిత బంధు ఇస్తాం
- సత్తుపల్లిని జిల్లాను చేసి తీరుతాం
- ఢిల్లీ, కర్ణాటక నుంచి ఎన్నికల కోసం నోట్ల కట్ల బయలుదేరాయి
- ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్

**సత్తుపల్లి, సెప్టెంబర్ 30(మనం న్యూస్) :** :సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపు ఖాయమని ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు భీమా వ్యక్తం చేశారు, శనివారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 100 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించి స్థానిక కాకర్లపల్లి చంద్ర గార్డెన్ నందు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి పూడి మహేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన 2లో..

# సత్తుపల్లి నియోజకవర్గానికి దళిత బంధు అమలు

**బోనకల్ మండలానికీ వర్తింపు**
**కేటీఆర్ హామీ ఇచ్చిన గంటలోనే జీఓ విడుదల**
**మంత్రి పువ్వాడ, ఎంఎల్ఏ సండ్ర, జెడ్పీ ఛైర్మన్ కమల్‌రాజ్ హర్షం**

**ఖమ్మం, సెప్టెంబర్ 30(మనం బ్యూరో) :** సత్తుపల్లి నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో దళిత బంధు అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హుజురాబాద్ తర్వాత నూరు శాతం దళిత బంధు అమలవుతున్న రెండవ నియోజకవర్గంగా సత్తుపల్లి నిలిచింది. సత్తుపల్లి సభలో కేటీఆర్ హామీ ఇచ్చిన గంటలోనే జీవో నెంబర్ 16ను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో పాటు మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లో 100% దళిత బంధు అమలు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇప్పటికే మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో 100 శాతం దళిత బంధు అమలైంది.

**మంత్రిపువ్వాడ, సండ్ర హర్షం**

సత్తుపల్లి నియోజకవర్గంతో బోనకల్ మండలం లో వంద శాతం దళిత బంధు అమలు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడంపై మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం 2లో..

# కాంగ్రెస్ తుంగ పూస లాంటిది ఎంత తొక్కితే అంత లేస్తం..

**-కాంగ్రెస్ లేకపోతే నీకు బతుకే లేదు**
**-విమర్శించే ముందు నీ స్థాయి ఏంటో తెలుసుకో**
**-చెప్పుకోడానికి చేసిందేమీ లేక కాంగ్రెస్ పై విమర్శలా..**
**- రాజకీయాల్లో డబ్బులు ఎర చూపిందే బీఆర్ఎస్**
**- గాలి మోటార్ లో వచ్చి గాలి మాటలు కాదు**
**- దమ్ముంటే అభివృద్ధిపై చర్చ పెట్టు**
**- మంత్రి కేటీఆర్ పై పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఫైర్**




**ఖమ్మం, సెప్టెంబర్ 30(మనం బ్యూరో) :** కాంగ్రెస్ పార్టీ ఓ తుంగ పూస లాంటిదని ఎంత గట్టిగా తొక్కితే అంత పైకి లేస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మంత్రి కెటిఆర్ పై ఫైర్ అయ్యారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసి ఉండకపోతే నీకు నీ కుటుంబానికి బతుకే లేదని కాంగ్రెస్ ను విమర్శించే ముందు నీ స్థాయి ఏంటో ఆలోచించుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా కెటిఆర్ కాంగ్రెస్ పై చేసిన విమర్శలకు గట్టి కౌంటర్ ఇచ్చారు. జిల్లా పర్యటనలో బాగంగా పది ఏండ్లుగా జిల్లాకు ఏం చేశారో చెప్పకుండా కెటిఆర్ కాంగ్రెస్ పై విషం చిమ్మే ప్రయత్నం చేశారని, దీన్ని బట్టి చూస్తుంటే చెప్పుకోడానికి ఖమ్మం లో ఆయన చేసింది శూన్యమని స్పష్టం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లతో తండ్రీ కొడుకులకు భయం పట్టుకుందని అందుకే సుడిగాలి పర్యటనలు చేస్తూ కాంగ్రెస్ పై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కు ఎన్నో ఏండ్ల నాటి చరిత్ర ఉందని ఖమ్మంలో 2లో..

# కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఖమ్మం ప్రజలు ఆలోచించి అభివృద్ధి వైపు అడుగులు వేయాలని కోరారు.

**ఎన్‌టిఆర్ పార్కు ప్రారంభం**

లకారం ట్యాంక్‌బండ్‌పై 1.37 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ పార్కుతో పాటు ఎన్‌టిఆర్ విగ్రహాన్ని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిన మహా నాయకుడు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. రాముడు ఎలా ఉంటాడో తెలియదు, కృష్ణుడు ఎలా ఉంటాడో తెలియదు. మనకు రాముడైనా, కృష్ణుడైనా ఆయనేనని అన్నారు. దేశంలో తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది ఎన్‌టిఆర్ అని అన్నారు. ఆయన పేరు తనకుండడం సంతోషంగా ఉందన్నారు. ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నాన న్నారు. అనంతరం మున్నేరుపై నిర్మించనున్న తీగల వంతెనకు, మున్నేరుకిరువైపులా ఆర్‌సిసి వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరిగిన సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామ నాగేశ్వరరావు, బండి పార్ధసారధిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్‌సి తాతా మధు, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య, ఏఎంసి ఛైర్మన్ దోరేపల్లి శ్వేత, విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# వెంకట వీరయ్య గెలుపు ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన సభలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్‌పై, బిజెపిపై తీవ్ర స్థాయిలో విమర్శనా వస్త్రాలు సంధించారు. 150 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అవకాశం వచ్చినా అభివృద్ధి సాధించలేకపోయిందని, ఒకే ఒక్కసారి అని చెప్పే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తుందన్నారు, 150 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ ఎన్నడో ముసలదైపోయిందని నేడో రేపో కాటికి కాలు చాపునని, ఆ పార్టీ నాయకులు ఆశలు దింపుడుకళ్లెం ఆశలని అన్నారు. 6 గ్యారంటీలు కాదు కదా మూడు గ్యారెంటీలైతే కచ్చితంగా నెరవేరుస్తారని సంవత్సరానికి ఒక ముఖ్యమంత్రిని, స్కీములు స్కాములతో పాటు గ్యారంటీ లేని అమలు చేయలేని హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతుందని వ్యాఖ్యానించారు. ఇదే నియోజకవర్గం నుంచి ఇద్దరు నాయకులు టికెట్ ఇవ్వలేదని కెసిఆర్ పై నింద ఆరోపణలు చేసి బయటికి వెళ్లారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ఆ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాలు చేయని అభివృద్ధి టిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో 9 ఏళ్లలో చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కరెంటు విషయంలో ఆవాకులు చావాకులు పేలుతున్నారని, మీకు దమ్ము ధైర్యం ఉంటే సత్తుపల్లిలో మండలం పేరు చెప్పి 24 గంటలు కరెంటు వైర్లు పట్టుకొని చూడాలన్నారు. ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను సత్తుపల్లి తో పాటుగా జిల్లా మొత్తం 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంతో సీతారామ ప్రాజెక్టును తలపెట్టామని, త్వరలోనే సీతారామ పూర్తి చేసి ముందుగా సత్తుపల్లి నియోజకవర్గానికి తోపాటు ఖమ్మం జిల్లాకి గోదావరి నీళ్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. 200 రూపాయల కాంగ్రెస్ పార్టీ పింఛన్ నుంచి కెసిఆర్ ప్రభుత్వంలో 2000 వరకు పెంచుకున్నామని కెసిఆర్ కిట్టు రైతుబంధు రైతు భరోసా రైతు భీమా మరెన్నో పథకాలు ప్రజా సంక్షేమం కోసం కేసీఆర్ ప్రవేశపెట్టారని రానున్న రోజుల్లో మరోసారి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , మధిర, లింగాల కమల్ రాజ్ విజ్ఞప్తి మేరకు సత్తుపల్లి నియోజకవర్గానికి, బోనకల్లు మండలంలో ప్రతి కుటుంబానికి దళిత బంధు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని నేడో రేపో మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను ఏర్పాటు చేసి దళత బందు అందరికీ అందేలాగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నేడో, రేపో ఉత్తర్వులు కూడా వెలుపడతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న ఎన్నికల్లో గెలిచిన తర్వాత సత్తుపల్లి ని కూడా జిల్లా చేస్తామని, మరోసారి తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రి కాఉన్నారని, రానున్నది బీ ఆర్ఎస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. కుంభకోణ పార్టీలు బిజెపి కాంగ్రెస్ పార్టీలను ఎన్నికల్లో గెలుపొందేందుకు ఢిల్లీ కర్ణాటక నుంచి కోట్ల రూపాయలతో బయలుదేరాయని, డబ్బులు తీసుకొని వారికి మీరే తగిన బుద్ధి చెప్పాలని కోరారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య స్వాతిముత్యం సినిమాలో కమలహాసన్ వలే పట్టుబట్టి పట్టు విడవని విక్రమార్కుని లాగా అభివృద్ధి పథకాలు అందించటంలో ముందంజలో ఉన్నారని, రేపు రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, సండ్రను నియోజకవర్గ ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బండి పార్థసార రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మనసున్న మంచి మనిషి అని, 108 కంటే వేగంగా వచ్చి ప్రజా సమస్యలు తీరుస్తున్న వ్యక్తి అని, ఆయనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పై బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి అంశం లోను పోరాడుతుందని, రైతు పక్షపాత ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్రాఉ. మరోసారి కెసిఆర్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కోసం పూడి మహేష్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ ఛైర్మన్ వనమా వాసు, జడ్పిటిసి సభ్యులు రామారావు, ఎంపీపీ దొడ్డా హిమావతి, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్థానిక టిఆర్ఎస్ నాయకులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు,......

# కాంగ్రెస్ తుంగ పూస లాంటిది ...

(మొదటి పేజీ తరువాయి)

నెలకొన్న పరిశ్రమలు కాంగ్రెస్ ప్రభుత్వం నాటి హయాంలో ఏర్పాటు చేసినవే అని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వాటి అమలు తీరుపై రిప్రజెంటేషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న మమ్మల్నీ పోలీస్ లతో అడ్డుకున్నారని మండిపడ్డారు.పది హేడ్లలో బీఆర్ఎస్ సాధించిన ప్రగతి లిక్కర్, లీకుల స్కాం లే అని ఎద్దేవ చేశారు.ప్రాజెక్ట్ ల పేరుతో కొన్ని లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారని కాగ్ నివేదికలే చెపుతున్నాయని గుర్తు చేశారు.ఖమ్మంలో కార్పొరేషన్ ని బ్యాంక్ కు తాకట్టు పెట్టి వంద కోట్ల రూపాయల అప్పు తీసుకున్న నీచమైన పాలన ఎప్పుడు ఎక్కడ జరగలేదని మండిపడ్డారు. ఇచ్చిన మాట తప్పని ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని ముఖ్య మంత్రి ఎవరైనా, ప్రధాన మంత్రి ఎవరైనా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పై అవాకులు చెవాకులు మానేసి ప్రజా సమస్యల పై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...కెటిఆర్ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ ను చూస్తుంటే పువ్వాడ అజయ్ కు మంత్రి కెటిఆర్ ఎంత భయపడుతున్నారో దీన్ని బట్టి అర్థం అవుతోందని అన్నారు. బిసి రుణాలు,మైనార్టీ రుణాలు, దళిత బంధు ల పేరుతో ప్రజలను మభ్య పెడుతూ మళ్ళీ ఓట్లు అడిగి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. అరవై యేండ్ల లో కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నిస్తున్నారని అరవై యేండ్ల లో కాంగ్రెస్ ప్రత్యేక తెలంగాణ ఇచ్చిందని మీరు ఇప్పుడు అనుభవిస్తున్న భోగ భాగ్యాలను కాంగ్రెస్ వేసిన భిక్ష కాదని అని ఎద్దేవా చేశారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ హంగు ఆర్భాటాలతో హడావడిగా వచ్చి అభివృద్ధి చేస్తాం అని శంకుస్థాపనలు చేస్తే నమ్మడానికి ఖమ్మం ప్రజలు తెలివి తక్కువ వాళ్ళు ఏం కాదని గుర్తు చేశారు. మీరు ఏంటో మీ ప్రభుత్వం ఏంటో ఇక్కడి ప్రజలకు తెలుసు అని మీ దోపిడీ, కమిషన్ల కాంట్రాక్టలతో విసుగు చెందారని అన్నారు. నిధులు నీల్లు నియామకాలు అంటూ కల్లబొల్లి మాటలతో అధికారం దక్కించుకుని ఒక్క ఉధ్యోగ నియామక ప్రక్రియ ను పూర్తి చేయలేని అసమర్థ నాయకత్వం రాష్ట్రంలో ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని అక్రమలతో సంపాదించిన సొమ్మును అంతా ప్రజలకు పంచి పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మిక్కిలి నేనీ మంజుల, పి సి సి సభ్యులు జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొడ్డా నగేష్, మహ్మద్ రఫేదా బేగం, పల్లెబోయిన భారతి చంద్రం, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, నగర కాంగ్రెస్ నాయకులు ముస్తాఫా తదితర నాయకులు పాల్గొన్నారు.



# డిసిసిబి లో పదోన్నతి పొందిన ఉద్యోగులకు నియామక పత్రాలు

## – అందజేసిన డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య

**ఖమ్మం, సెప్టెంబర్ 30(మనం బ్యూరో) :** జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో పదోన్నతి పొందిన ఉద్యోగులకు శనివారం నియామక పత్రాలను ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు కూరాకుల నాగభూషణం చేతుల మీదగా అందజేశారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 15 మందికి ఉద్యోగున్నతి కల్పించారు. బ్యాంకులో ఒక అసిస్టెంట్ జనరల్ మేనేజర్, ముగ్గురు మేనేజర్లు, 11 మంది అసిస్టెంట్ మేనేజర్లు గా ఇన్ సర్వీస్ క్యాటగిరి ద్వారా పదోన్నతి కల్పించాలని పాలక వర్గం నిర్ణయించగా....నిబంధనలను అర్హతల ఆధారంగా 15 మందికి అవకాశం లభించింది. తొలుత రాత పరీక్షను ముంబైలోని ఐబీపీఎస్ (ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంక్ పర్సనల్ సెలక్షన్) ద్వారా ఈ నెల 10వ తేదీన రాత పరీక్ష నిర్వహించారు. ఇక డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం అధ్యక్షుడిగా, టస్కాబ్ అధికారి వివేక్, బ్యాంక్ సీఈవో అట్లూరి వీరబాబు, బ్యాంక్ ప్రొఫెషనల్ డైరెక్టర్ రామబ్రహ్మం కమిటీ సభ్యులుగా కమిటీని నియమించి రాత పరీక్షలో మెరిట్ ఆధారంగా ఒక్కో పోస్టుకు ఐదుగురు చొప్పున ఉద్యోగులను ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ మేరకు మేనేజర్ గా పనిచేస్తున్న కళ్యాణికి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గా, అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్న ఇందు, సతీష్, మమత లకు, మేనేజర్లుగా స్టాఫ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రేష్మ, శరత్ చంద్రిక, నిరీష,చరిష్మా, శిరీష, కృష్ణవేణి, సునీల్, బాలకృష్ణ, ఉదయ్, ప్రార్థన విజయ, సుధాకర్ కు అసిస్టెంట్ మేనేజర్లుగా పదోన్నతి లభించింది. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో అట్లూరి వీరబాబు, జిఎం లు నర్మదా, పద్మావతి, డీజీఎం లు ఏజీఎంలో బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన



**ఖమ్మం, సెప్టెంబర్ 30(మనం న్యూస్) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గంలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, మందడి నర్సయ్యగూడెం, జక్కేపల్లి, గోరిలాపాడుతండా, జుజ్జులరావు పేట, పాలేరు, ఎర్రగడ్డ తండా, క్రిష్టాపురం, చేగొమ్మ గ్రామాలను, ఖమ్మం రూరల్ మండలంలోని కామంచికల్, జానాబాద్ తండా, మద్దివారి గూడెం తదితర గ్రామాలను సందర్శిస్తారన్నారు. ఆయా గ్రామాలను సందర్శించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# సత్తుపల్లి నియోజకవర్గానికి

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు.

**ఫలించిన ఎమ్మెల్యే సండ్ర కృషి**

దళితబంధు అములకు ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య, ఎంపీ పార్ధసారధి రెడ్డి కృషి ఫలించింది. సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు ఇస్తున్నట్లు మంత్రి కేటీఆర్.. ప్రకటించిన గంట వ్యవధిలోనే జీవో జారీ అయింది. దీంతో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎంపీ పార్ధసారధి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తమ విన్నపాన్ని మన్నించి దళితబంధు ను అమలు చేస్తున్నట్లు ప్రకటించి జీఓ జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి నియోజకవర్గ ప్రజలందరి తరపున పాదాభివందనం చేస్తున్నామని తెలిపారు.

## ఎమ్ఇఓ ప్రభాకర్ సేవలు అభినందనీయం : ఎంపీడీఓ

**మధిర, సెప్టెంబర్ 30(మనం న్యూస్):** మధిర మండల విద్యాశాఖ అధికారిగా వై ప్రభాకర్ 10 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని మధిర మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల సీఆర్పీలు బృందం శనివారం ఉదయం స్థానిక మండలవనరుల కేంద్రం నందు ఘనసన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మధిర ఎంపీడీవో సిలార్ సాహెబ్ మాట్లాడుతూ పది సంవత్సరాలుగా రెండు మండలాల్లోని సుమారు 400 మంది ఉపాధ్యాయులకు ఎటువంటి లోటుపాటు జరగకుండా నిరంతరం సేవలు అందిస్తున్న వై ప్రభాకర్ మధిర మండల స్థాయిలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ముఖ్యంగా రెండు మండలాలలోని ప్రజా ప్రతినిధులను సైతం మెప్పిస్తూ అందరి మన్ననలను అందుకుంటున్న ఎమ్ఇఓ ప్రభాకర్ అభినందనీయులు అని పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ మాట్లాడుతూ రెండు మండలాలలోని ఉపాధ్యాయుల సహకారంతోనే నిర్విఘ్నంగా విద్యావ్యవస్థ నడుస్తుందని తెలిపారు. ముఖ్యంగా వివిధ రకాల ఉపాధ్యాయ సంఘాలు ఉన్నప్పటికీ అందరూ చక్కని సమన్వయంతో అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్లారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రెస్ మిత్రులు, ఎం ఆర్ సి సిబ్బంది సహకారంతో మధిర మండల విద్యాశాఖను జిల్లాస్థాయిలో ముందుంచడానికి చేయూత అందించారని వారి సహకారం మరువలేమని పేర్కొన్నారు. పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాస్థాయి ఉత్తమ ఫలితాలు మదిర మండలంలో రావడం మధిర మండల ఉపాధ్యాయుల నిర్వీరామ కృషి వలననే సాధ్యం అని అభినందించారు.అనంతరం మండలంలోని నాలుగు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల చేత ఎంపీడీవో సమక్షంలో ప్రభాకర్ కి ఘన సన్మానం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగు కాంప్లెక్స్ల ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ విజయశ్రీ, మురళి మనోహర్, చెరుపల్లి శ్రీహరి గార్లతో పాటు ఉపాధ్యాయులు సాయికృష్ణ, మేడపల్లి శ్రీనివాసరావు, రామకృష్ణసి ఆర్ పి లు పి బాబురావు, సి హెచ్ ప్రభాకర్, జయాకర్, బి నాగేశ్వరావు, ఎన్ స్వరూప,ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ రాంబాబు, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహని అఖిలభారత రజక సంఘం జాతీయ అధ్యక్షుడు మొగ్గ అనిల్ కుమార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ..ఆనాడు స్వరాష్ట్రం కోసం జరిగిన తెలంగాణ విముక్తి ఉద్యమంలో మెరిసిన అగ్ని కణమే వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాటం ఆదర్శ ప్రాయమని, తెలంగాణ కోసం ఆమె పోరాడిన స్ఫూర్తి మరువలేనిదని , భావి తరాలకు ఆమె పోరాట పటిమ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. జాతీయ దోబీ రిజర్వేషన్ సంఘం జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఊరూరా ఐలమ్మ విగ్రహాలు పెట్టి మన ఐక్యతను చాటుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. అదే స్ఫూర్తితో ఎస్సీ రిజర్వేషన్ కోసం పోరాటం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ ఎస్సీ జాబితాలో చేర్చుతామని పార్టీ మేనిఫెస్టోలో పెట్టి అమలు చేస్తామని హామీ ఇచ్చే పార్టీకి ఓటు వేద్దామని రాష్ట్ర రజకులను కోరారు రాష్ట్ర అధ్యక్షులు ఆత్మకూరు సంజీవరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఒక్కొక్క రాజకీయ పార్టీ రజకులకు ఐదు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు మహోత్సవానికి



తెలంగాణ రజక ఉద్యమ నేత సుంకేటి పోశెట్టి రజక సీనియర్ నాయకులు కొత్తపల్లి శివకుమార్ జక్కుల వెంకటరమణ ఉద్యోగ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గూడెపు నాగలింగం మోరపాక నాగయ్య రజక సంఘం జిల్లా నాయకులు పసలాది ముత్తయ్య సత్యనారాయణ ఏనుగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిఐఓ ఆకస్మిక తనిఖీ

**ఏన్కూరు, సెప్టెంబర్ 30(మనం న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రిజిస్టర్లను, కళాశాల పరిసరాలను, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఎంసెట్, జేఈఈ, నీట్ తదితర పరీక్షలకు విద్యార్థులకు తగిన శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థుల హాజర శాతాన్ని పెంపొందించాలని, అందుకు ప్రతి ఒక్క అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వం ఇస్తున్న ఉచిత పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ విషయమై కళాశాల గ్రంథాలయాన్ని సందర్శించి లైబ్రేరియన్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హెచ్.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు జి.సుందర్,



కృష్ణప్రసాద్, రామారావు, వెంకటేశ్వరరావు, కిషోర్, రాజన్న, సాంబ, లక్ష్మీనరసింహరావు, విజయలక్ష్మి, లావణ్య, రమాదేవి, కవిత, మస్తాన్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయం కమిటీ ప్రమాణస్వీకారం

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 30(మనం న్యూస్) :** మండలంలోని తీర్థాల గ్రామం లోని శ్రీ సంఘమేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. దేవాలయ కమిటీ నూతన చైర్మన్ భూక్యా రామా నాయక్‌తో, కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం గ్రామంలో కంఠమహేశ్వర స్వామి దేవాలయంకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి విరాళం అందించారు.



## అమరవీరుల త్యాగాలు వృధా కావు: ప్రజాపంథా



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30 (మనం న్యూస్):** భూమికోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన ఎందరో అమరవీరుల త్యాగాలు వృధా కావని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద నాయకులు ఎన్నబోయిన శ్రీనివాసరావు అన్నారు. శనివారం బచ్చోడు గ్రామంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా, ఇఫ్టూ జిల్లా నాయకుడు తిమ్మిడి ఉపేందర్ రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. అమరుల బాటలో ప్రతి ఒక్కరు ప్రయాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకుడు తిమ్మిడి హనుమంతరావు. గొర్రెపాటి శ్రీనివాసరావు. గొర్రెపాటి ఉపేందర్. తిమ్మిడి వెంకన్న. కందుకూరి నాగయ్య. తిమ్మిడి రవి. గొర్రెపాటి శ్రీకాంత్. తిమ్మిడి సైదమ్మ. స్పందన. సుభద్ర. సంధ్య. తిమ్మి డి రజిత. తిమ్మిడి రఘుబాబు. శ్రావ్య. అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ నాయకుల అరెస్ట్



**రఘునాథపాలెం, సెప్టెంబర్ 30(మనం న్యూస్) :** మంత్రి కేటి ఆర్ పర్యటన నేపథ్యంలో డివైఎఫ్ఐ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంఆ డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ మాట్లాడుతూ నిరుద్యోగుల,ప్రజా సమస్యలపై విన్నతులు కూడా తీసుకోలేని స్థితిలో కేటీఆర్ ఉన్నారని విమర్శించారు. టీ.యస్.పి.యస్.సి నీ రద్దు చేసి, నిరుద్యోగ భృతి అమలు చేసి, జిల్లాకి జనరల్ యూనివర్సిటీ నీ ప్రకటన చేశాకే పర్యటించాలనీ డిమాండ చేశారు. అంతా అభివృద్దే చేస్తే ముందస్తు అక్రమ అరెస్టులు చేయడం ఎందుకని ప్రశ్నించారు. డివైఎప్ఐ నాయకులతోపాటు కాంగ్రెస్ మండల నాయకుడు జోనెబోయిన.పాపయ్య, యూత్ కాంగ్రెస్ నాయకుడు కొట్టేష్ తదితరులను అరెస్టు చేశారు.

## గుండెపోటుతో బీఆర్ఎస్ కార్యకర్త పాలవాయి ఉపేందర్ మృతి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30 (మనం న్యూస్) :** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పాలవాయి మలూన్రు కుమారుడైన పాలవాయి ఉపేందర్ గుండెపోటుతో అకస్మాత్తుగా శుక్రవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి స్పందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారికి కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అంద చేశారు. పాలవాయి ఉపేందర్ మృతదేహంపై బిఆర్ఎస్ గ్రామ శాఖ నుండి జండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పిండిప్రోలు ఎంపీటీసీ పులుగుజు వెంకటేశ్వర్లు, తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, వార్డ్ మెంబర్ కిరణ్, బీఆర్ఎస్ నాయకులు తాతా. రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి. చంద్రశేఖర్, చామకూరి వెంకట్ చామకూరి శరత్ గోకినపల్లి వెంకన్న, కత్తుల. రాజు, పాలవాయి సురేష్ చామకూరి .పెద్ద వెంకన్న వీరేందర్, కిన్నెర .రమేష్, యూత్ నాయకులు శరత్, పాలమాల. వెంకన్న ,వీరన్న మైసయ్య, వెంకన్న, నాగి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మనది ప్రజాస్వామ్యమా, రాచరికమా ?

–కె.టి.ఆర్. జిల్లాకు వస్తే అక్రమ అరెస్టులెందుకు? – సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, సెప్టెంబర్ 30(మనం న్యూస్) :** ముఖ్యమంత్రి కొడుకు కెటిఆర్ జిల్లాకు వస్తే ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల కార్యకర్తలు బయట తిరగకూడదా? మనది ప్రజాస్వామ్యమా, లేక రాచరికమా? అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కెటిఆర్ జిల్లా పర్యటన సందర్భంగా సిపిఎం వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా వీరభద్రం, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావులను వైరాలో తమ ఇండ్లలో ఉండగా అక్రమంగా అరెస్టుచేసి పోలీస్ స్టేషన్కు తరలించారన్నారు. వైరా ఎం.ఎల్.ఎ. రాములు నాయక్ పర్మిషన్ తీసుకొని పామాయిల్ రైతుల సమస్యలపై మెమోరాండం యివ్వటానికి వెళ్ళిన రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, రైతు సంఘం నాయకులు చింతనిప్పు చలపతిరావు, సంక్రాంతి పురుషోత్తంలను అంజనాపురం (కొణిజర్ల) సభ వద్ద అరెస్టు చేశారని, రఘునాథపాలెం మండల కార్యదర్శి నవీన్ రెడ్డిని ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం వద్ద, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.బషీర్తో పాటు జిల్లావ్యాప్తంగా డివైఎఫ్ఐ నాయకులను, ఖమ్మంలో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అభివృద్ధి కార్యక్రమాల పేరుతో కెటిఆర్ చేసిన పర్యటన ఎన్నికల పర్యటన లాగానే వుంది. పైగా ఎప్పుడో ఏడాది క్రితం ప్రారంభమైన మున్సిపల్ కార్యాలయాన్ని, 6 నెలల క్రితమే ప్రారంభమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ను, గోళ్ళపాడు ఛానల్, పార్కులను మళ్ళీ ప్రారంభించడం అనేది ఎన్నికల స్టంట్ మాత్రమే అని ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం పట్ల కనీస



గౌరవం లేదని, తాము ప్రజా ప్రతినిధులమని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలనేది మర్చిపోయి, అహంకారపూరితంగా, పెత్తందారులుగా, నియంతలుగా ప్రజలను అణచివేసే వైఖరిని కొనసాగిస్తే ప్రజాస్వామ్యమే ప్రాణంగా భావించే ఖమ్మం జిల్లా ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరిక చేశారు.

# ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

... ఫోటోగ్రాఫర్స్ కు ఉచిత హెల్త్ కార్డులు .. కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షుడు అప్పట్ల సతీష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అక్టోబర్ 6 7 8 తేదీల్లో హైదరాబాదులో జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్ ను ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ వారి కుటుంబ సభ్యులకు కిమ్స్ ఆస్పత్రిలో ఉచిత వైద్య చికిత్స కోసం హెల్త్ కార్డు ఇస్తామని ఆయన తెలిపారు. హెల్త్ కార్డు కావలసినవారు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జిరాక్స్ ఫ్యామిలీ ఫోటోను సెప్టెంబర్ మూడో తారీఖు లోపు అంద చేయాలని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షులు బోడపట్ల సతీష్ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ



సమావేశంలో గౌరవ అధ్యక్షులు ఎల్ ప్రవీణ్ కుమార్ ఎల్ కిషోర్ రమేష్ అశోక్ సందీప్ సులేమాన్ రాజేష్ రాము ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# స్త్రీలకు అన్ని రంగాల్లో సమానవకాశం కల్పించాలి: ఐద్వా

...అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజన కార్మికులకు సంఘీభావం



**మధిర, సెప్టెంబర్ 30(మనం న్యూస్):** స్త్రీలకు అన్ని రంగాల్లో సమానవకాశం కల్పించినప్పుడు మాత్రమే దేశం అభివృద్ధి చెందుతుందని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు బగ్గవేటి సరళ, అప్రోచ్ సమీనా తెలిపారు. మధిరలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ లో పిలుపులో భాగంగా అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన కార్మికుల నిరవధిక సమ్మె జరుగుతుంది. ఈ ఈ సమ్మెకు ఐద్వా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు దేశంలో రాష్ట్రంలో స్త్రీలను ప్రతిరంగంలో చిన్నచూపు చూస్తున్నారని, ప్రతి రంగంలోని కూడా స్త్రీని అణిచివేయ బడుతుందని, స్త్రీలకు శ్రమకు తగిన వేతనం అందించటం లేదని తెలిపారు. నేడు సమాజంలో పురుషులకు దీటుగా స్త్రీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని, అయినా కానీ అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులకు సుప్రీంకోర్టు ప్రకటించిన కనీస వేతనం చెల్లించడంలో ఈ ప్రభుత్వాలు వైఫల్యం చెందినయన్నారు. నేడు సృష్టికి మూలం స్త్రీ అయినా స్త్రీలు మాత్రం బానిసగా చూస్తున్నారని, స్త్రీలపై అత్యాచారాలు జరుగుతున్న ఈ ప్రభుత్వాలు పట్టి పట్టనట్టుగా ఉంటున్నాయి అన్నారు. స్త్రీలకు ఉద్యోగాల్లోనూ, ప్రజా ప్రతినిధి వ్యవస్థలోనూ ఎక్కువ అవకాశాలు కల్పించినప్పుడు మాత్రమే స్త్రీ అభివృద్ధి చెందుతుందన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం 33% మహిళా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేసినా కానీ దాన్ని వెంటనే అమలుపరిచే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులు అందరూ ఎక్కువగా మహిళలే ఉన్నారని, వారి శ్రమ దోపిడీ చేయవద్దని వారికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని లేనియెడల ఐద్వా ఆధ్వర్యంలో వారికి అండగా ప్రత్యక్ష కార్యచరణ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు బండి పద్మ నాయకులు మండవ ఫణీంద్ర కుమారి, ఫాతిమా బేగం అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు చావా పద్మ, అన్నం వరలక్ష్మి, విజయలక్ష్మి, ఆశవర్కర్ సృజన, లక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మికులు కృష్ణకుమారి, రమాదేవి,చిన్ని, ధనలక్ష్మి, అంగన్వాడి ఆశా మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్ బిఆర్ఎస్లో చేరిక

... పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కందాళ



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 30(మనం న్యూస్):** నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్ బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బిఆ ర్ఎస్లో చేశారు. పాలేరు నియోజకవర్గంలో నిత్యం బిఆర్ఎస్ లో చేరికలు కొనసాగుతున్నాయి. మంగా ఫురం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ధరావత్ నాగేశ్వరరావు బిఆర్ఎస్లో చేరారు.

## కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్

– ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థులు




**మధిర, సెప్టెంబర్ 30(మనం న్యూస్):** ఇటీవల విడుదల చేసిన కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్– 2023 సీట్ అలాట్మెంట్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మధిర విద్యార్థులు మెరుగైన కళాశాలలో సీట్లు సంపాదించారు. ఎకనామిక్స్ లో కే. పుల్లమ్మ, యల్.దివ్య కోటి ఉమెన్స్ కాలేజీ, హైదరాబాద్ లో సీట్ సంపాదించగా ఎస్.కె . సైదా కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ వరంగల్ నందు యం. శివాని మరియు యం. రాకేష్ కుమార్ యూనివర్సిటీ పీజీ కాలేజ్ సుబేదారి కేయూ నందు సీట్ సంపాదించారు. అంతే కాకుండా ఏం రాకేష్ కుమార్ తెలుగు సబ్జెక్టులో మహాత్మా గాంధీ యూనివర్సిటీ నల్గొండ నందు మరియు సుబేదారి కళాశాల వరంగల్ నందు హిస్టరీ సీటు సంపాదించడం జరిగింది ఈ సందర్భంగా మెరుగైన ర్యాంకులు సాధించి అత్యుత్తమ కళాశాలలో పీజీ సీట్లు సంపాదించిన విద్యార్థిని విద్యార్థులను వారిని ప్రోత్సహించిన సిబ్బందిని కళాశాల ప్రిన్సిపాల్ శాస్త్రి , వైస్ ప్రిన్సిపల్ రవి, అధ్యాపక అధ్యాపకేతర బృందం అభినందించారు.

## చెవిలో పువ్వుతో నిరసన తెలిపిన మధ్యాహ్న భోజన కార్మికులు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30 (మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండలంలో మధ్యాహ్న భోజన కార్మికులు రెండవ రోజు సమ్మె లో పెంచిన 2000 రూపాయలు జీతాలు ఇవ్వకుండా చెవిలో పువ్వులు పెట్టారని కార్మికులు తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు వశపంగు వీరన్న మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మెను ప్రభుత్వం పరిశీలించి వారి పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్ పద్మ గౌడుగు ముత్తమ్మ సుంచు ఉపేంద్ర జి ఉప్పమ్మ పెరుమాళ్ళపల్లి మంగమ్మ ఎస్ కె మైరు నన్నిబి భద్రమ్మ సంతోష మంగమ్మ వెంకటమ్మ మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొన్నారు

# సింగరేణి భూ నిర్వాసితులకు రైల్వే బాధితులకు 3 న ఇండ్ల స్థలాలను పంపిణీ చేస్తా

**– కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 30 (మనంప్రతినిధి) :** సింగరేణి విస్తరణ వలన చుంచుపల్లి మండలంలోని సింగరేణి ప్రాంతాలైన వనమా కాలనీ, ఎస్ ఆర్ టి నగర్, మాయా బజార్, ప్రాంతాలలో నివసిస్తున్న వారిని ఖాళీ చేయాలని సింగరేణి సంస్థ కోరడం జరిగింది. వారికి ప్రత్యామ్నాయంగా కొత్తగూడెంలోని ప్రాంతాల్లో వీరికి నివాస స్థలాలను ఇవ్వాలని శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు కోరిన మీదట ఇండ్ల స్థలాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. దీంతో ఎంఎల్ఏ వనమా ఇటీవల సింగరేణి అధికారులతోను, రెవెన్యూ అధికారులతో వనమా సంప్రదింపులు జరిపారు. దీంతో ఇండ్లు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలను పంపిణీ చేస్తున్నట్లు ఎంఎల్ఏ వనమా తెలిపారు. ఇండ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా, వీరికి గృహలక్ష్మి క్రింద ఇండ్ల నిర్మాణం చేయనున్నట్లు వనమా తెలిపారు. అంతే కాకుండా గతంలో కొత్తగూడెంలోని రైల్వేశాఖ వారు కొంతమంది ఇండ్లను తొలగించడం జరిగిందని, దీంతో వీరికి కూడా ప్రత్యామ్నాయంగా ఇండ్ల స్థలాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఆ హామీ ప్రకారంగా వీరికి కూడా ఇండ్ల స్థలాలను పంపిణీ చేయడం జరుగుతుందని వనమా తెలిపారు. ఇంకా ఇండ్లు లేని వాళ్ళు ఎవరూ ఆందోళన చెందవద్దనీ, వారికి కూడా ఇండ్ల స్థలాలు ఇస్తామని వనమా హామీ ఇచ్చారు.స్థల పరిశీలన చేసిన ఎంఎల్ఏ వనమా ...ఈ నెల 3 న ఇండ్ల స్థలాలు పంపిణీ చేసే స్థలాన్ని ఎంఎల్ఏ వనమా అధికారులను వెంటబెట్టుకొని పరిశీలించారు. ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా, లే అవుట్ చేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వనమా అధికారులను ఆదేశించారు. 3 వ తేదీన నిర్వాసితులకు బోజన సదుపాయం, మంచినీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.



# ధన్ పాల్ శ్రీనివాస్ సేవలు ఎంతో అభినందనీయం

**–జిఎం పర్సనల్ వెల్ఫేర్ ఆర్సి బసవయ్య**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 30 (మనంప్రతినిధి):** సింగరేణి సంస్థలో క్లర్క్ గా పదవిలో చేరి అనంతరం వెల్ఫేర్ ఆఫీసర్ గా పదోన్నతి పొంది, అంచలంచెలుగా ఎదిగి వివిధ హోదాలలో, వివిధ ఏరియాలలో 34 సంవత్సరాల సుదీర్ఘమైన సుహృద్భావ వాతావరణంలో ఆదర్శ అధికారిగా అధికారుల కార్మికుల అభిమానం చూరగొని శనివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా, కొత్తగూడెం కేసిఓఏ క్లబ్లో పర్సనల్ డిపార్ట్ మెంట్ వారు ఏర్పాటు చేసిన పదవీ విరమణ పొందిన డిజిఎం( పర్సనల్) రిక్రూట్మెంట్ సెల్ ధన్ పాల్ శ్రీనివాస్ ను జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కె బసవయ్య పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ధన్ పాల్ శ్రీనివాస్ గురించి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ లో పలు పదవుల్లో క్రమ శిక్షణ తో, అంకిత భావంతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని, పర్సనల్ విభాగానికి వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ముఖ్యంగా రిక్రూట్మెంట్ సెల్ హెచ్ఓడిగా భాధ్యతలు చేపట్టిన అనతికాలములోనే పెండింగ్ లో ఉన్న నోటిఫికేషన్లన్నింటిని పరిష్కరించి, అన్ని పరీక్షలను నిర్వహించారని, అది అత్యంత గొప్ప విషయమని అన్నారు. పదవి విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) ఈఈ సిఎస్ఆర్ కవితానాయుడు, ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం(పర్సనల్) విలాస్ శ్రీనివాస్ పోత్దార్, ఎస్.వి.రావు, పర్సనల్ మేనేజర్ లు ముకుంద సత్యనారాయణ, వైవిఎల్ వరప్రసాద్, బి.రాజగోపాల్, డివై.పిఎం లు కే.శివ కుమార్, వి.అనిల్, డి.నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, పి.వి.సత్యనారాయణ, జికే.కిరణ్ కుమార్, వెల్ఫేర్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక నిమజ్జన మహోత్సవం

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 30 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గౌతమిపురం కాలనీ లో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాలను స్థానికముదిరాజ్ యూత్ నేతృత్వంలో అంగరంగ వైభవంగా కన్నులపండుగగా నిర్వహించడం అనేది అక్కడి సాంప్రదాయానికి నిదర్శనమనే చెప్పుకోవాలి.ఈ సందర్భంగా జరిగిన గణష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఊరూ వాడ ప్రజలతో మమేకమై అంత్యంత భక్తిశ్రద్ధలతో కొలుస్తూ పార్వతీపరమేశ్వరుని సంద్రమైన గంగానమ్మ ఒడిలోకి చేర్చుతూ....భక్తుల కోలాహలం నడుమ సాగనంపడం జరిగింది.గణనాధుని నిమజ్జన కార్యక్రమం సందర్భంగా....గణేష్ మండపంలో నిర్వహించిన స్వామివారి ప్రసాదం లడ్డు వేలంపాటను రూ.25500/-లకు స్వామివారి పట్టుపంచెను రూ.5000/-లకు కమిటీ సభ్యులు దక్కించుకోవడం జరిగింది.గౌతమిపురం నందు నిర్వహిస్తున్న గణపతి ఉత్సవ కమిటీ గోనెల చిన వెంకటేశ్వర్లు గోనెల రవి కుమార్ గోనెల సతీష్ కుమార్(మనం రిపోర్టర్) మేకల సతీష్ కన్నెబోయిన సతీష్ పుట్టి ప్రసాద్ బజన సుదర్శన్ మేకల సర్వేశ్వరావు చట్టు అంజనేయులు బజన జగదీష్ మేకల సారధి నీరుడు వెంకటేశ్ వీర్ల అబ్బయ్య బజన శ్రీను కంకణాలు ప్రవీణ్ మేకల ప్రకాష్ బజన సారధి నీరుడు నాగరాజు,వీర్ల శ్రీను నీరుడు సుమంత్,బీసు సందీప్,నీరుడు సతీష్ సారధి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసనగా బైక్ ర్యాలీ

**దమ్మపేట, సెప్టెంబర్ 30(మనం న్యూస్):** దమ్మపేట మండల కేంద్రంలో టిడిపి నాయకుడు నారా లోకేష్ పిలుపుమేరకు మండల పార్టీ తెలుగుదేశం ఆధ్వర్యంలో రోడ్ల మీదకు వచ్చి ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ద్విచక్ర వాహనాల హారర్ కొడుతూ నిరసనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి భద్రం, గడ్డిపాటి సత్యనారాయణ, అల్లాడ అప్పారావు,పెనికలపట్టి కృష్ణయ్య, హరి చౌదరి, భోగి సత్యంమరియు టిడిపి నాయకుల పాల్గొన్నారు.



## పినపాక నియోజకవర్గం లో చందా సంతోష్ విస్తృత ప్రచారం



**మణుగూరు సెప్టెంబర్ 30 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డిటౌన్ అధ్యక్షులు మందా నాగరాజు ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కన్వీనర్, టీపీసీసీ సభ్యులు డాక్టర్ చందా సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం 6 గ్యారెంటీ, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వివరించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్లలో ప్రవేశపెట్టినటువంటి పథకాలను క్లుప్తంగా వివరించారు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి అని ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.సొంత ఇల్లు లేని ప్రతి పేదవారికి న్యాయం జరగాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,బీ బ్లాక్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు, బీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మైనార్టీ మండల నాయకులు ఎస్కే కాజా మియా ,చోటే మియా , వాజిద్,ప్రభాకర్, చల్ల వెంకట్ నారాయణ ,మణుగూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ , మణుగూరు టౌన్ అధ్యక్షులు బోనగిరి శివ సైదులు, మణుగూరు మైనార్టీ అధ్యక్షులు లతీఫ్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మత్స్య సహకార సంఘం సర్వ సభ్యుల సమావేశం

**మధిర, సెప్టెంబర్ 30(మనం న్యూస్)**:మధిర మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో నేడు ఆదివారం ఉదయం 10.30 గంటలకు మధిర శివాలయం ప్రాంగణంలో సర్వ సభ్యుల సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి సంఘం సభ్యులందరూ హాజరుకావాలని మధిర మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పులిపాటి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## మేడిదపల్లి లో ఘనంగా గణేష్ నిమజ్జనం



**తిరుమలయపాలెం, సెప్టెంబర్ 30 ( మనం న్యూస్):** మండల పరిధిలోని మేడిద పల్లి గ్రామం లో శనివారం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం నిర్వహించారు. వాడవాడలా తిరుగుతూ 'జై బోలో గణేష్ మహారాజ్' అనే నినాదాలతో గ్రామం దద్దరిల్లే విధంగా యువకులు కోలాహాలంగా భక్తి శ్రద్ధలతో నిమజ్జన యాత్రని శాంతియుతంగా కొనసాగించారు. మేడిద పల్లి గ్రామ సర్పంచ్ బండ్ల విజయ సురేష్ మాట్లాడుతూ వినాయక చవితి నుండి నిమజ్జనం వరకు అన్ని విధాలుగా సహకరించిన మాకు అన్ని రకాలుగా ఆర్థికంగా తోడ్పాటు అందించిన పెద్దలందరికీ, అన్ని రకాలుగా సహకరించిన మేడిదపల్లి యువకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్ర పుష్పలత పాపిరెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులు రాంపంగు వెంకన్న బండ్ల సంగయ్య బండ్ల ధోని రాంపంగు గోపి తదితరులు పాల్గొన్నారు

# వ్యక్తిగత స్వార్థంతోనే ఎన్నికల డిమాండ్




**ఇల్లందు సెప్టెంబర్ 30 (మనం న్యూస్) :** ఇల్లందు ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి జి ఎల్ బి కే ఎస్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఎంగరేణిలో 2017 నాడు గెలిచిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు సంఘం కాలపరిమితి పూర్తి అయిన తర్వాత, విప్లవ,జాతీయ కార్మిక సంఘాల పోరాటంతో యాజమాన్యం దిగి వచ్చి సమాన హోదా సర్కులర్ ను విడుదల చేపించుకున్న తర్వాత, కొన్ని సంఘాలు వారి వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికలకు ఉవ్విళ్లురుతున్నారని విమర్శించారు. సమాన హోదా సర్కులర్ వచ్చాక ఏఐటియుసి కి త్వరితగతిన ఎన్నికలకు వెళ్లాలనే అత్యుత్సాహం లో ఏ కార్మిక వర్గ ప్రయోజనాలు దాగి ఉన్నాయో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మెజార్టీ కార్మిక సంఘాలు గెర్వాజరు అయినప్పటికీ కేవలం రెండు సంఘాలను ముందర పెట్టుకొని ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదన్నారు. ఇకపోతే ఎన్నికలు జరిగే అంతవరకు యాజమాన్యం విడుదల చేసిన సర్కులర్ గని స్థాయి నుండి కార్పొరేట్ స్థాయి వరకు ఆచరణలో పెట్టకపోతే ,జరగబోయే ఆందోళన కార్యక్రమాలకు పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యమే వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే సారంగపాణి, రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్,సురేష్, తదితరులు పాల్గొన్నారు......

# కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 30(మనం న్యూస్):** తెలంగాణ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీని తెల్లవారుజామున 5:30 గంటలకు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ అరెస్టు అయిన వారిలో నేలకొండపల్లి మేజర్ గ్రామ ఉప సర్పంచ్ లక్కం ఏడుకొండలు,ఖమ్మం జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు బోయిన వేణు,పాలేరు నియోజకవర్గ ఖీఇ సెల్ నాయకులు సురేపల్లి రవి,గట్టిగుండ్ల విజయ్, పగిడిమర్రి అజయ్,దేవపొంగు నాగరాజు,గట్టిగుండ్ల తిరుపతిరావు,నరేందర్ వీరబాబు,గట్టిగుండ్ల సురేందర్, గట్టిగుండ్ల నాగరాజు,సుంకర భుచక్రవర్తి,తదితరులు ఉన్నారు.

# బందోబస్తు విధుల్లో నాలాలో పడి మహిళా హెడ్ కానిస్టేబుల్ మృతి

**– కొత్తగూడెం పోలీస్ శాఖలో విషాద ఛాయలు**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 30 (మనంప్రతినిధి):** ప్రమాదవశాత్తు కొత్తగూడెంకు చెందిన మహిళా హెడ్ కానిస్టేబుల్ మృతి చెందడంతో కొత్తగూడెం పోలీస్ శాఖలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ పర్యటన నేపథ్యంలో శనివారం బందోబస్తుకు విధుల నిమిత్తం మహిళా హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి భద్రాచలం వెళ్ళింది. భద్రాచలంలో కురిసిన కుండపోత వానతో పట్టణమంతా జలమయమైంది. రామాలయం అన్నదాన సత్రం వద్ద విధినిర్వహణలో ఉన్న మహిళా హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి రోడ్డుపై వరదగా పారుతున్న నీటిని దాటే క్రమంలో ప్రవాహంలో కొట్టుకుపోయి. ప్రాణాలు కోల్పోయారు. కొద్దిదూర లోని స్లూయిజ్ కాలువలో శ్రీదేవి మృతదేహం లభ్యం అయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కాగా కొద్ది సేపటి క్రితం వరకు అందరితో కలసి ఉన్న తమ సహచరురాలు, ప్రమాదవశాత్తు మృతి చెందడంతో పోలీసుశాఖలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. తమ సహచరురాలు తమ కళ్ళ ఎదుటే ప్రాణాలు కోల్పోవడంతో సహచర మహిళా పోలీసులు శ్రీదేవి మృతదేహం వద్ద కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతురాలి భర్త కూడా పోలీసు శాఖలోనే పనిచేస్తున్నారు. ఈ ఘటనతో కొత్తగూడెం పోలీస్ శాఖలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా భారీ వర్షం కారణంగా మంత్రి కెటిఆర్ భద్రాచలం పర్యటన రద్దు చేసుకున్నారు.

# గంటల మోతతో చంద్రబాబుకు మద్దతు



**కారేపల్లి, సెప్టెంబర్ 30 (మనం న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు శనివారం మండల కేంద్రమైన కారేపల్లి లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో తెలుగుదేశం ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గంటలు మోగించి, ఈలలు వేసి మద్దతు తెలిపారు. ముందుగా ఆలయంలో పెద్దమ్మ తల్లికి చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ ప్రజలను జగన్మోహన్ రెడ్డి సైకో పాలన నుంచి విముక్తులు చేయాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండియాకుబ్ అలి, కంచి రమేష్ నాయుడు, చిన్ని శ్రీనివాసరావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, బోగ్గారపు ముఖర్జీ, ఎలగందుల మధు, పెద్దమ్మ సత్యం, దుగ్గినపుడి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా లెవెల్ బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ , పవర్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 30 (మనంప్రతినిధి):** సింగరేణి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు ఏరియా లెవెల్ బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ మరియు పవర్ లిఫ్టింగ్ పోటీలను వెల్ఫేర్ ఆఫీసర్ గౌరవ కార్యదర్శి టి శ్రీనివాస రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ, కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులు కంపెనీ లెవెల్ లోనే కాకుండా కోల్ ఇండియా లెవెల్ లో కూడా పతకాలు సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ మరియు పవర్ లిఫ్టింగ్ వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులను అక్టోబర్ 4 మరియు 5 వ తేదీలలో ఇల్లందులో జరిగే కంపెనీ లెవెల్ పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సూపర్వైజర్ ఎంసి. పోస్ నెట్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ ఏ.వి.రమేష్ మరియు బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ మరియు పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# మిడ్డే మీల్స్ మహిళా కార్మికులను రోడ్డుపాలు చేసిన కేసీఆర్

**– మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు విజయలక్ష్మి**

**–బిక్షాటన చేసి నిరసన తెలిపిన కార్మికులు**



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 30 (మనంప్రతినిధి)** ప్రభుత్వ పాఠశాల్లో వంటావార్పు చేస్తున్న మహిళా కార్మికుల చెల్లించాల్సిన బకాయి వేతనాలు, బిల్లులు చెల్లించకుండా మిడ్డే మీల్స్ మహిళా కార్మికులను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్డుపాలు చేస్తున్నాడని ఏఐటీయూసీ అనుబంధ మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సేతపల్లి విజయలక్ష్మి ఆరోపించారు. బకాయి వేతనాలు, బిల్లలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మిడ్డే మీల్స్ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె సందర్భంగా శనివారం పట్టణంలోని వ్యాపారకూడళ్లలో బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పది రోజులుగా డిమాండ్ల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కార్మికులు డిమాండ్లు వినే తీరిక కూడా కేసీఆరుకు లేకపోవడం విచారకరమన్నారు. చేసిన పనికి చెల్లించాల్సిన వేతనాలు, పెట్టిన పెట్టుబడి బిల్లులు చెల్లించలేని దోస్తీలో ప్రభుత్వం ఉందని అన్నారు. తక్షణమే బకాయి వేతనాలు, బిల్లులు చెల్లించాలని, ముఖ్యమంత్రి హామీ మేరకు రూ 3వేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సత్తెనపల్లి విజయలక్ష్మి, అన్నవరపు వెంకటేశ్వర్లు, మంగ, రమావతి, ప్రభావతి, లక్ష్మి, రాధ, సరోజ, శ్రీదేవి, బాదెమోమ, వెంకటలక్ష్మి, విజయ, కమలమ్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార రథానికి రేగా కాంతారావు ప్రత్యేక పూజలు



**మణుగూరు, సెప్టెంబర్ 30 (మనం న్యూస్) :** మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రచార రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తానే స్వయంగా నడిపారు..

# ఇల్లందు ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**ఇల్లందు, సెప్టెంబర్ 30 (మనం న్యూస్):** ఇల్లందులోని మెయిన్ రోడ్ స్కూల్ ప్రాంగణంలో సమ్మె చేస్తున్న ఆశా వర్కర్ల సమ్మెకు శనివారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కామ్రేడ్ ఆవులూరి మధు మద్దతు తెలిపారు. సమ్మెను ఉద్దేశించి వారు మాట్లాడుతూగత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్ట ప్రకారం 26000 ఇవ్వాల్సి ఉండగా,9700 రూపాయలు ఇస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని నిందించారు.కనీసం పీఎఫ్,ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు కూడా లేవని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా లేవని అన్నారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు,భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సారంగ పాణి,అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల ఐ ఎఫ్ టి యు. రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు,అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి యనగంటి చిరంజీవి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.....



# ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించిన సిఐటియు నేతలు

## ....అంగన్వాడీ,మధ్యాహ్న భోజన కార్మికుల మానవహారం రాస్తా రోకో




**ఇల్లందు, సెప్టెంబర్ 30 (మనం న్యూస్) :** ఇల్లందు సిఐటియు నాయకుల అక్రమ అరెస్టుపై సిఐటియు శ్రేణులు ధర్నా నిర్వహించారు. శనివారం మంత్రి కేటీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వివిధ పార్టీల నాయకుల ముందస్తు అక్రమ అరెస్ట్ చేయడాన్ని తీవ్రస్థాయిలో ఖండించారు. అక్రమనిర్బంధించడం పై సిపిఎం నాయకులు స్పందిస్తూ ఇల్లందులో గత ఇరవై రోజులుగా అంగన్వాడీ లు,గత మూడు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న మధ్యాహ్నభోజనకార్మికులు(సీఐటీయూ) ఎంఆర్ఓ, ఎంఈఓ ఆఫీసుల వద్ద గల సమ్మె శిబిరాలను ప్రదర్శనగా వచ్చి గోవింద్ సెంటర్ కూడలి వద్ద రాస్తా రోకో, మానవహారం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కే మరియ అధ్యక్షతన జరిగిన సభలోసీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి,మధ్యాహ్న భోజన భోజన కార్మికయూనియన్ సిఐటీయు జిల్లా కార్యదర్శి సుల్తానా లు మాట్లాడుతూ భద్రాచలానికి మంత్రి కేటీఆర్ వస్తున్నందున భద్రాచలం ఆఫీసు లో ఉన్న అంగన్వాడీ సీఐటీయూ నాయకులు జిలుకర పద్మ, ఎం బీ నర్సారెడ్డి, పాల్వంచలో సీఐటీయూ నేత దోడ్డా రవి కుమార్ లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి దుమ్ముగూడెం పోలీసు స్టేషన్ కు తరలించడానికి నిరసనగా నిరసన ధర్నా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నేతలు తాళ్లూరి కృష్ణ, కూకట్ల శంకర్ లు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీలు ఫాతిమా,దేవేంద్ర ,నాగలక్ష్మి,వసంత, కారం పద్మ అరుణ,మధ్యాహ్న భోజన కార్మికులు కుమారి, రాణి విజయ లక్ష్మి సువర్ణ మాదవి అన్నపూర్ణ పాల్గొన్నారు.

# గ్యాంగ్ మెన్ కి ఉద్యోగ విరమణ శుభాకంక్షలు తెలిపిన ఎంపీపీ జల్లిపల్లి

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 30(మనం న్యూస్) :** అశ్వారావుపేటలోని పంచాయితీ రాజ్ డిపార్ట్ మెంట్ లో గ్యాంగ్ మెన్ గా బాధ్యతలు నిర్వహిస్తూ 40 సంవత్సరాలు పూర్తి చేసుకొని నేటితో ఉద్యోగ విరమణ పొందుతున్న గ్యాంగ్ మెన్ వేంకటేశ్వర్లు ను అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు పంచాయితీ రాజ్ డిఇ శ్రీరామం,ఎంపీడీవో శ్రీ ని వా స రా వు , ఎం పీ ఓ సీ తా రా వ ు రా జు , జూ ఖీ ఛి శ్రీనివాస రావు,టైపిస్ట్ ప్రసాద్,వర్క్ ఇన్స్పెక్టర్ శ్యామ్, నియోజక వర్గ నాయకులు శెట్టిపల్లి. రఘురామ్ ,పంచాయతీ రాజ్ డిపార్ట్ మెంట్ అధికారులు పాల్గొన్నారు.



# మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూచిక బోర్డులు ఏర్పాటు




**దమ్మపేట, సెప్టెంబర్ 30(మనం న్యూస్) :** దమ్మపేట మండల కేంద్రంలో ముష్టిబండ అచ్యుతాపురం జాతీయ రహదారిపై మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాద సూచిక బోర్డులను ఫౌండేషన్ సభ్యులు ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు సూచిక బోర్డులు లేకపోవడంతో ముష్టిబండ అచ్యుతాపురం జాతీయ రహదారి వద్ద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఆ ప్రదేశాల్లో ప్రమాదాలు జరుగు స్థలం అనే బోర్డులను ఏర్పాటు చేసినట్లు మేము సైతం ఫౌండేషన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులు గ్రామస్తులు మేము సైతం ఫౌండేషన్ సభ్యులను అభినందించారు

## ప్రతిపక్షాలను ముందస్తు అరెస్ట్ చేయడం పిరికిపంద చర్య



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 30 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ నాయకులు బట్టా విజయ్ గాంధీ ని ముందస్తు అరెస్టు చేశారు. రాష్ట్ర మంత్రివర్యులు కేటియర్ భద్రాచలం పర్యటన సందర్భంగా ప్రతిపక్షాలను-ప్రజాసంఘాల నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం అప్రజాస్వామ్యవిధానమని, ఇందులో భాగంగా నేటి తెల్లవారుజామునే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ జడ్పీటీసీ సభ్యులైన బట్టా విజయ్ గాంధీని ముందస్తు అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ పాలనకు నాంది పలుకుంతుందని అన్నారు. ముందస్తు అరెస్టులను ఖండించారు.

## ఉద్యోగవిరమణ చేస్తున్న ఉద్యోగి కి ఘణ సన్మానం




**ఇల్లందు, సెప్టెంబర్ 30 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి జి.యం కార్యాలయం లో గత 35 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ శనివారం ఉద్యోగ విరమణ పొందుతున్న అయితరాజు శ్రీనివాసరావు, డి.వై.సూపరిడెంట్ ను ఏరియా ఇన్ ఛార్జ్ జనరల్ మేనేజర్ పి.శ్రీనివాసు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థ నందు 35 సంవత్సరాలపాటుఅంకితభావంతో, అకుంఠిత దీక్షతో వృత్తినే దైవంగా భావించి, నీతి నిజాయితీలతో, వివిధ హోదాలలో వివిధ మైన్స్ డిపార్ట్మెంట్లో పనిచేసి సహోద్యోగుల అధికారుల మనల్ని పొంది, పదవి విరమణ చేస్తున్న సందర్భంగా విరి శేష జీవితం, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విరజిల్లాలని ఆకాంక్షిస్తున్నామని వారి కోరారు. అనంతరం ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సినటువంటి బెనిఫిట్స్ గ్రాట్యూవిటి, సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ ఆర్డర్ ఎఫ్.బి.ఐ.ఎస్ మొత్తం వారికీ అందజేయడం జరిగింది. అదేవిధంగా రిటైర్మెంట్ రోజునే వారికి రావాల్సినటువంటి బెనిఫిట్స్ అందేలా కృషి చేసినటువంటి పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులకు ఉద్యోగులకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఆర్.వి నరసింహ రాజు, డి.జి.యం.పర్సనల్ జి.వి.మోహన్ రావు, డి.జి.యం. సర్వే బాలాజీ నాయుడు, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, యూనియన్ ప్రతినిధులు యాదగిరి, లచ్చిరాం ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొనారు.

## కేటీఆర్ భద్రాచలం పర్యటన రద్దు



**భద్రాచలం, సెప్టెంబర్ 30( మనం న్యూస్):** భారీ వర్షం కారణంగా బీఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భద్రాచలం పర్యటన రద్దయునట్లు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రకటించారు. ఖమ్మం పర్యటన అయిన వెంటనే వాతావరణం సహకరించని కారణంగా ఖమ్మం నుండి సత్తుపల్లి వెల్లినట్లు తెలిపారు. కేటీఆర్ రూ.54 కోట విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాల్సి ఉంది.

## ఇంజనీరింగ్ అధికారులా... మజాకా

### ...ప్రారంబానికి ముందే ఛిద్రం అయిన శిలాఫలకం

**భద్రాచలం, సెప్టెంబర్ 30 (మనం న్యూస్) :** మంత్రి కేటీర్ ప్రారంభించాల్సిన శిలాఫలకం శనివారం మధ్యాహ్నం భద్రాచలంలో కురిసిన వర్షానికి ఛిద్రం అయ్యింది. ప్రతిష్టాత్మకంగా 39 కోట్ల రూపాయల నిధులతో తలపెట్టిన కరకట్ట పొడిగింపు పనులు శంకుస్థాపన కోసం కూనవరం రోడ్ లోని శిశుమందిర్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ శిలాఫలకంను కేటీఆర్ ప్రారంభించాల్సి ఉంది. మంత్రి పర్యటన రద్దు అయుంది. ఒక్క వర్షానికే దిమ్మ నుండి శిలాఫలకం ఊడి పోయింది. మన ఇంజనీరింగ్ అధికారులు పనితీరు అలాగుంటుందని విమర్శలు వెల్లువెత్తాయి.

# రాములన్న సారథ్యంలో శంకరన్న నాయకత్వం

- అనతి కాలంలోనే అందరి మన్ననలు
- సీనియర్లకు గౌరవం జూనియర్లకు ప్రోత్సాహం
-- ప్రతి నెల మీటింగులతో నాయకుల్లో నమ్మకం









**కారేపల్లి, సెప్టెంబర్ 30 (మనం న్యూస్);**వైరా శాసనసభ్యులు రాములు నాయక్ సింగరేణి మండలంలో జరిగిన ఒక సమావేశంలో మండల పార్టీకి సంబంధించి అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. అప్పటికప్పుడే ఉన్న పాత మండల అధ్యక్షుడిని కాదని మొదట కన్వీనర్ గా ఆ తర్వాత పూర్తిస్థాయిలో మండల అధ్యక్షుడిగా కొత్త వ్యక్తికి బాధ్యతలు అప్పజెప్పారు. అప్పటికి మండలంలో భిన్నమైన విధంగా టిఆర్ఎస్ పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితుల్లో సీనియర్లను కాదని మండల అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు తొడిదల గూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్. అప్పటి పరిస్థితులను చూసి స్వక్షంతో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులు సైతం ఉమాశంకర్ సంక్లిష్టమైన బాధ్యతలు తలకెత్తుకున్నాడని అనుకున్నారు. చిన్నతనం నుంచి తను చేసే పనిని ఒక ఛాలెంజ్ గా తీసుకోవడం అలవాటుగా చేసుకున్న ఉమా శంకర్ అనూహ్య సమయంలో ఎమ్మెల్యే తనకు అప్పగించిన బాధ్యతను సైతం అదేవిధంగా ఛాలెంజ్ గా తీసుకున్నాడు. అప్పటినుంచి మొట్టమొదటిగా ఎదురైన గ్రామ శాఖల నియామకాల్లోనే తనదైన శైలి చూపించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంగా ఉంటేనే రాష్ట్రస్థాయిలో సైతం పార్టీ బలోపేతంగా ఉంటుంది అని నమ్మే కమ్యూనిస్టు సిద్ధాంతాలను గ్రామ శాఖలు ఏర్పాటు చేయడంలో చూపించారు. తమ గ్రామ నాయకుడిని వారే ఎన్నుకోవాలి అనుకునే విధంగా మండల అధ్యక్షుడు నిర్ణయించే దానికి స్వస్తి చెప్పి ఆ అవకాశాన్ని స్థానిక నాయకత్వానికి కల్పించారు. అక్కడి నుండి ప్రతినెల 11వ తేదీన గ్రామ శాఖ అధ్యక్షుడు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించి ఎప్పటి కప్పుడు క్షేత్ర స్థాయిలో పార్టీ బలాబలాలను తెలుసు కొని అధినాయకత్వానికి చేరవేస్తూ కిందిస్థాయి నాయకులకు దిశా నిర్దేశం చేయడంలో సఫలీకృతుడు అయ్యారు. ప్రభుత్వ కార్యక్రమమైన, పార్టీ కార్యక్రమమైనా ఎమ్మెల్యే ఆదేశాలతో పని చేసుకుంటూ ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని పారదర్శకంగా ప్రజలకు అందేందుకు నిరంతరం కృషి చేశారు. ప్రభుత్వ పథకాలు ఏమొచ్చినా ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ బాధ్యులు చర్చించి నిర్ణయం తీసుకునే విధంగా వారికే వదిలేసారు. ఈ చర్యలతో ఉమా శంకర్ నాయకత్వంపై క్షేత్రస్థాయిలో మరింత నమ్మకం ఏర్పడింది. మండల అధ్యక్షుడిగా రాజకీయ అనుభవం తక్కువ ఉన్న తనని నియమించినా ఏనాడు తనకున్న మండల అధ్యక్షుడి పదవిని గర్వంగా భావించకుండా ఎంతో బాధ్యతగా భావించారు. ఒకవైపు సీనియర్లకు సముచిత ప్రాధాన్యం, గౌరవం ఇస్తూనే జూనియర్లను, ఉద్యమకారులను ప్రోత్సహిస్తూ నిరంతరం రామన్న జపమే చేస్తూ పార్టీకి వీర విధేయుడుగా పని చేశారు. ఇటీవల కాలంలో కెసిఆర్ అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో అనేకచోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మరల టికెట్ ఇచ్చినా కిందిస్థాయి కార్యకర్తలు అసమ్మతి గళం వినిపించారు. వైరాలో మాత్రం సిట్టింగ్ కాదని మాజీ ఎమ్మెల్యేను అభ్యర్థిగా ఖరారు చేశారు. అందుకు వైరా పరిస్థితి భిన్నంగా ఉందంటే అది కేవలం సింగరేణి మండలంలో ఉన్న నాయకత్వం పటిమకు నిదర్శనంగా కనిపిస్తుంది. వైరా అభ్యర్థిగా తమ నాయకుడిని కాదని మాజీ ఎమ్మెల్యేకు అధిష్టానం అభ్యర్థిత్వం ఖరారు చేస్తే తన నాయకుడైన ఎమ్మెల్యే రాములు నాయక్ మాటే శిరోధార్యంగా చైతన్యవంతం కలిగిన సింగరేణి మండలం లో ఎటువంటి అసమ్మతికి తావు లేకుండా మండలంలో ఉన్న రాములు నాయక్ వర్గం మొత్తం మదన్ లాల్ అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపింది అంటే రాములన్న సారధ్యానికి శంకరన్న నాయకత్వ పటిమకు నిదర్శనంగా కనిపిస్తోంది. మదన్లాల్ మొట్టమొదటిసారిగా మండలానికి వచ్చిన నేపథ్యంలో రాములు నాయక్ వర్గం మొత్తం హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారంటే క్షేత్రస్థాయిలో ఉమా శంకర్ మార్కు స్పష్టంగా కనిపిస్తోంది. సింగరేణి మండలంలోని అత్యధికంగా గత ఎన్నికలలో టిఆర్ఎస్ కు ఓట్లు నమోదు అయ్యాయి. ఈసారి సైతం అదే విధంగా కారు గుర్తుపై ఏక పక్షంగా ఓటు నమోదు అయ్యేవిధంగా శాసన సభ్యులు రాములు నాయక్ ఆదేశాలతో ఉమాశంకర్ సారథ్యంలో పనిచేసి పార్టీ శ్రేణులు తమ సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. రాబోయే ఎన్నికల్లో సైతం ఇదేవిధంగా ఉమా శంకర్ తన మార్కును చూపించాలని మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కోరుకుంటు అభినందిస్తున్నారు.

## గంగమ్మ ఒడికి గణపయ్య

### బొడ్రాయి సెంటర్లో ఘనంగా వినాయక చవితి నిమజ్జనం







**ఆళ్లపల్లి సెప్టెంబర్ 30 (మనం న్యూస్):** తొమ్మిది రోజులు ఊరు ఊరు వాడ వాడ అత్యంత భక్తి శ్రద్ధలతో నిలుపుకున్న గణనాధుని నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలో బొడ్రాయి సెంటర్ నందు శనివారం వినాయక నవరాత్రుల పురస్కరించుకొని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి కిషోర్ దంపతుల అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ గణనాధుని నవరాత్రుల సందర్భంగా విగ్రహ దాత తాళ్లపల్లి నవీన్ సునీత దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు, వినాయక నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఊకే కిషోర్ బాబు మంజు భార్గవి దంపతులకు, తాళ్లపల్లి నవీన్ సునీత దంపతులకు కమిటీ వారి ఆధ్వర్యంలో శాలువులతో సన్మానం నిర్వహించారు. అనంతరం లడ్డు వేలం పాట నిర్వహించగా గంధసిరి వెంకన్న జయమ్మ దంపతులు 20,500కి సొంతం చేసుకాగా, కలశం వేలంపాటలో బూర్న రాంబాబు విజయ దంపతులు 15,016 రూపాయలకు సొంతం చేసుకున్నారు. అనంతరం అంగరంగ వైభవంగా గణనాథుడి శోభాయాత్రను గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు వీధి వీధిలో ముత్యాలు చేస్తూ గంగమ్మ వాడికి సాగనంపారు. ఈ కార్యక్రమంలోకమిటీ సభ్యులు తాళ్లపల్లి నవీన్ తాళ్లపల్లి చిరంజీవి తళ్లపల్లి శ్రావణ్ తాళ్లపల్లి శేఖర్ వగలబోయిన అశోక్ బుర్ర సతీష్ కొమరం కృష్ణంరాజు బుర్ర రవి మందపురి అజిత్ తాళ్లపల్లి నవజీవన్ తాళ్లపల్లి వినయ్ తాళ్లపల్లి వేణు పగలబోయిన కళ్యాణ్ రావుల వికాస్ కొమరం మధు కొమరం వెంకన్న కొమరం నవీన్ గంధసిరి అనిల్ గంధసిరి పవన్ కోతి పవన్ కాకపోయినా సర్వేషు తాళ్లపల్లి నరేష్ తాళ్లపల్లి సంతోష్ తాళ్లపల్లి కోటేష్ సుతారి అజయ్ డేవిడ్ కొమరం సాయి బిజ్జ శంకర్ వగలబోయిన రాంబాబు కొమరం శివ బూడిది నరేష్ బూడిది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులను ఖండించిన టిడిపి

### దొంగచాటుగా ఎన్టిఆర్ విగ్రహావిష్కరణ : వాసిరెడ్డి రామనాధం



**ఖమ్మం, సెప్టెంబర్ 30(మనం న్యూస్) :** మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాపితంగా తమ నాయకులను పోలీస్ స్టేషన్ లలో నిర్బంధించటాన్ని టిడిపి ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాదం ఖండించారు. శనివారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశ లంఓ ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్ట్ లతో నిర్బంధించటాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఆందోళనలో తెలుగు ప్రజలు వుంటే ఖమ్మం నగరం లో నెలకొల్పిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని, పార్కుని దొంగతనంగా దొంగ చాటుగా ఆవిష్కరించటం అమానుషమని అన్నారు.. కొన్ని వేల మంది మధ్య ఆవిష్కరించాల్సింది పోయి టిడిపి నాయకత్వానికి లోకల్ కార్పోరేటర్ లకు కూడ తెలియకుండా కేటిఆర్, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేలవంగా ఆవిష్కరించటం సరైంది కాదన్నారు. వచ్చే ఎన్నికలలో ప్రభుత్వ పతనం తప్పదని వారికి తెలుగుదేశం శ్రేణులు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్ , ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ , ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ , లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు , తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రధినిది చుండూరు రాజరాజేశ్వరి, తెలుగుమహిళ జిల్లా అధ్యక్షులు మందపల్లి రజని, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి భాస్కర్ రావు , మందా వెంకట నారాయణ , పాలడుగు క్రిష్ణప్రసాద్ , నాగండ్ల లక్మణ్ , కన్నేటి పృద్వీ , నల్లమల రంజిత్ , బడేసాబ్ , చిరుమామిళ్ల రవి పాల్గొన్నారు.

# మహబూబాబాద్

## అంగన్వాడీ ఉద్యోగులపై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

### – కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి

**పెద్దవంగర, సెప్టెంబర్ 30(మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులపై మొండివైఖరి వీడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు,టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం పెద్దవంగర



మండల కేంద్రంలో గత 20 రోజులుగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మెకు అయన సంపూర్ణ మద్దతు తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి గర్భిణీలు, బాలింతలు, శిశువులకు ఆరోగ్యం కోసం సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లను పర్మినెంట్ చేయకుండా అతి తక్కువ వేతనాలు ఇస్తూ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,పని భారం ఎక్కువై చాలామంది మానసికంగా ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు,అంగన్వాడీ టీచర్లు గత 20 రోజుల నుండి సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా బెదిరింపులకు గురి చేయడం సరికాదని హెచ్చరించారు, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అంగన్వాడీ టీచర్లకు కాంగ్రెస్ పార్టీ తరపున న్యాయం చేసి, సమానమైన వేతనం ఇస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇస్లావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## అబివృద్ధిని చూసి ప్రజలు అధిక మెజార్టీతో గెలుపించాలి..

### –ఎమ్మెల్యే డి యస్ రెడ్యానాయక్

**దంతాలపల్లి, సెప్టెంబర్30 (మనం న్యూస్):** మండలం లోని దాట్ల,పెద్దముప్పారం,దంతాలపల్లి, దొనకొండ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు డోర్నకల్ శాసన సభ్యుడు డి యస్ రెడ్యానాయక్ శాంకు స్థాపనలు చేశారు ప్రజలు గణంగా స్వాగతం



పలికారు ఆటపాటలతో ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ నా పై నమ్మకం తో ప్రజలు ఆరు సార్లు ఎమ్మెల్యే గా గెలిపించారని అన్నారు, వారి రుణం తీర్చుకోవడాని నేనుకూడా ప్రతి గ్రామ గ్రామన అనేక అబివృద్ధి పనులు చేశానని అన్నారు,ప్రజల సౌకర్యం కోసం,ఒక ఊరుకు రెండు మూడు దారులను ఏర్పాటు చేశాం, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న నాకు ఓటు వెయ్యడం సబబే కదా అని ప్రజలను అడిగారు, మరిపెడలో100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేసాం, మీకు సేవ చేస్త, అభివృద్ధి చేస్తున్న నాకు మాత్రమే ఎన్నికలో ఓటు అడిగే హక్కు ఉందని అన్నారు, ఇక రెండు నెలల్లో ఎన్నికల ఉన్నాయని ప్రజలు జాగ్రత్తగా ఓటును వింయిగించుకొని అబివృద్ధి చేస్తున్న నన్ను అధిక మెజారిటి తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ నూకల వెంజటేశ్వర్ రెడ్డి,ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లా రెడ్డి,రైతు కో ఆర్డినేటర్ వొలాద్రి మల్లా రెడ్డి,పి ఏ సి యస్ చైర్మెన్ సంపేట రాము,మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారాపు వేణు, యువజన నాయకుడు కిషోర్,సర్పంచులు నూకల హిమబిందు, చొప్పరి ఉప్పలయ్య, అల్లం కృష్ణ,శైలజ వెంకట్ రెడ్డి, కొమ్మినేని రవీందర్, పాల్గొన్నారు

## ఇంగ్లీష్‌లెక్చరర్ కు గౌరవ డాక్టరేట్..

**మరిపెడ, సెప్టెంబర్ 30 :(మనం న్యూస్) :** మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ లెక్చరర్ గా పనిచేస్తున్న కె శ్రీనివాసుకు స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణా విధానములో ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జ్ డిజిటల్ యూనివర్సిటీ, యూ ఎస్ వారి డాక్టరేట్ ను పొందారని కళాశాల



ప్రిన్సిపాల్ శ్రీమతి ఆర్ ప్రేమలత తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత శ్రీనివాసును కళాశాలలో సన్మానించారు. ఈ అవార్డును ప్రోత్సాహకంగా తీసుకుని మరింత బాధ్యతగా పనిచేయాలని శ్రీనివాసుకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు డాక్టర్ ఎ కవిత, ఎ జె రామారావు, టి. వెంకన్న, జి. లక్ష్మణ్, యం. నాగలక్ష్మి, యం వీరన్న, టి కేదారి, జి వెంకట్ రెడ్డి, ఆఫీస్ సిబ్బంది యస్ కె యాకూబ్, యం రమ, జె కొమురయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల పై కఠిన చర్యలు తీసుకోవాలి...



మహబూబాబాద్, సెప్టెంబర్ 30(మనం ప్రతినిధి): బాల్య వివాహాలపై కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు జడ్జి జస్టిస్ ఎం.జి ప్రియదర్శిని జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. శనివారం జస్టిస్ ఎం.జి ప్రియదర్శిని జిల్లా పర్యటన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయవాదులతోనూ జిల్లా యంత్రాంగం తోను సమావేశాలను నిర్వహించారు జిల్లాలో జరుగుతున్న పలు కార్యక్రమాల కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు.విద్య వైద్య నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ శశాంక వివరించారు. విద్యాశాఖకు ప్రభుత్వం పటిష్టతనిచ్చిందన్నారు .13వేల మంది విద్యార్థిని విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా 80 శాతం మంది కి ప్రభుత్వం ఉచిత భోజనంతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల కు షెడ్యూలు కులాలకు షెడ్యూలు తెగలకు మైనారిటీ కి చెందిన విద్యార్థిని విద్యార్థులకు గురుకులం లు ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు వివరించారు వందలో 20 శాతం ఇతర విద్యార్థులు కాగా మిగిలిన80 శాతం విద్యార్థుల లో 30 శాతం మంది విద్యార్థులకు రెసిడెన్షియల్ కళాశాలలోనీ వసతి గృహాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యనభ్యసిస్తున్నట్లు వివరించారు.పదవ తరగతి ఫలితాలు కూడా 83%తో ఉందని వందకు వందశాతం ఫలితాలను సాధించేందుకుగాను పాఠశాల వారీగా సమీక్షిస్తున్నామన్నారు.వైద్యశాఖ నిర్వహణ తీరును వివరిస్తూ... రాష్ట్ర ప్రభుత్వం వైద్య శాఖలో పెను మార్పులు తీసుకొచ్చిందన్నారు మహబూబాబాద్ జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటుతో 20 మంది డాక్టర్లు ఉండే ఈ ప్రాంతం 80 మంది డాక్టర్లు రావడం జరిగిందన్నారు.ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో 350 పడకలు ఉండగా మెడికల్ కళాశాలలో 150 పడకలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలియచెప్పారు.అంతేగాక నర్సింగ్ కళాశాల కూడా 60 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని వైద్య తరగతులు మొదటి సంవత్సరం పూర్తిగా నర్సింగ్ కూడా మొదటి సంవత్సరం పూర్తి అయినట్లు తెలిపారు.జిల్లాలో 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా 173 సబ్ సెంటర్లు 139 పల్లె దౌఖానాలు ఏర్పాటు చేయడం జరిగిందని సబ్ సెంటర్లలో డాక్టర్లు ఉండే పరిస్థితి నేడు మహబూబాబాద్ కు వచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో యాదవులు ఎక్కువగా నివసిస్తున్న న్నందున పశు వైద్యశాలల సేవలను కూడా విస్తరింప చేస్తున్నామని తెలిపారు. కుక్కలకు ఆపరేషన్లను వరంగల్లో నిర్వహిస్తున్నామని జిల్లాలో ఏ బి సి సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ బీసీ సెంటర్ ఆవశ్యకతను గుర్తించి తొర్రూర్ లో కూడా నిర్మించామని , మరిపెడలో కూడా నిర్మాణం జరుగుతున్నదని తెలియజేశారు. .బాల్యవివాహాల నియంత్రణ విధానాలపై బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ నాగ వాణి తో సమీక్షిస్తూ 25 నుండి 30 వరకు కేసులు ఉన్నాయని దృష్టికి రావడంతో ఇకపై పోలీస్ శాఖ సహకారంతో కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఫోక్సో కేసుల పై అవగాహన కార్యక్రమాలను కళాశాలలో విస్తృతంగా చేపట్టాలన్నారు మహిళల రక్షణకు సఖి సెంటర్స్ షీ టీమ్స్ కృషి చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అనంతరం హై కోర్ట్ జస్టిస్ ఎం.జి ప్రియదర్శిని మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కోర్టును సందర్శించడం సంతోషంగా ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తను పోర్ట్ పోలియో జడ్జిగా ఈ జిల్లాకు నియమింపబడినప్పటి నుండి జిల్లాను సందర్శించి ఇక్కడి న్యాయవాడులతో మాట్లాడాలని అనుకున్నానని , అది ఇప్పటికి కుదిరిందని, ఈ సందర్భంగా ఈ జిల్లా కోర్టులోని అన్ని విభాగాలను పరిశీలించి కోర్టులో జరుగుతున్న జరుగుతున్నటువంటి పనుల పట్ల, జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ తీసుకుంటున్న శ్రద్ధపట్ల తన సంతృప్తిని వ్యక్తం చేశారు. కోర్టు ఆవరణలో జరిగిన సమావేశంలో న్యాయవాదులు తమ జిల్లాకు అడిషనల్ జిల్లా కోర్టు మరియు ఎస్సీ ఎస్టీ కోర్టు కావాలని, తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద అత్యధిక ఎస్టి జనాభా కలిగిన జిల్లాకు ఎస్టి కోర్టు కావాలనీ కోరినందున కృషి చేస్తా అన్నారు. . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా జడ్జి శ్రీ పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కోర్టుకున్న సమస్యల పట్ల జస్టిస్ మేడం సానుకూలంగా స్పందించడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జీలు మౌనిక, తిరుపతి , మట్ట సరిత, జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా పోలీసు అధికారి చంద్ర మోహన్ ,ఆర్డిఓ అలివేలు విద్యాశాఖ అధికారి రామారావు, వైద్య శాఖ అధికారి అంబరీష, బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు పరికిపండ్ల అశోక్ ,న్యాయవాదుల సంఘము అధ్యక్షుడు వెంకటస్వామి, కోర్టు పరిపాలనాధికారి క్రాంతికుమార్, జీపీ. వెంకటయ్య, ఏజీపీ ఆనంద్, పీపీలు కోర్టుసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశ్నించే తత్వానికి ప్రతీక మానుకోట

### టియుడబ్ల్యుజే (ఐజేయు) ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ

**మరిపెడ, సెప్టెంబర్ 30 (మనం న్యూస్) :** నైజాం పాలకుల అక్రమాలు, నిరంకుశత్వాన్ని ఎదిరించేందుకు ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని రగిలించిన కవి దాశరథి, పత్రికా రచయిత షోయబుల్లా ఖాన్ మానుకోట ప్రాంత వాసులు కావడం, వారి అడుగుజాడల్లోనే ఈ ప్రాంత జర్నలిస్టులు ప్రశ్నించే తత్వాన్ని పునికి పుచ్చుకొని వారికి ప్రతీకగా నిలుస్తున్నారని టియుడబ్ల్యుజే (ఐజేయు) ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ కేంద్రంలో శనివారం మరిపెడ టియుడబ్ల్యూజే (ఐజేయు) కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో విరాహత్ అలీ మాట్లాడుతూ ప్రజా చైతన్య స్ఫూర్తిదాతలైన దాశరధి, షోయబుల్లా ఖాన్ పుట్టిన మట్టి వాసనతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మానుకోట ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం 65 ఏళ్లుగా పోరాడుతూనే, మీడియా స్వేచ్ఛను కాపాడేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తోందని చెప్పారు. మీడియాలో కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోవడంతో స్వేచ్ఛగా జర్నలిస్టులు చివరకు ఎడిటర్ల కూడా స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులందరిని బిపిఎల్ గా గుర్తించి ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్యను అందించేందుకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ



ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు కార్పొరేట్ స్థాయి ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని విరాహత్ అలీ విజ్ఞప్తి చేశారు. జాతీయ కౌన్సిల్ సభ్యుడు దాసరి కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ అధినేత నానావత్ భూపాల్ నాయక్, ఐ జే యు జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండి సంపత్ కుమార్, గుంటి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు షోయబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే ఇటీవల దివంగతులైన జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు మరణించగా వారి ఆత్మ శాంతికి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గందశిరి రవి,జిన్నా లచ్చయ్య, శ్రీరంగం శ్రీనివాస్, రియాజ్ పాషా, అక్తర్ పాషా, తిరుమల రావు, చంద్రశేఖర్, షానవాజ్, ఉప్పలయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.